# మనం

## ఉమ్మడి వరంగల్

హన్మకొండ, భూపాలపల్లి, ములుగు, జనగాం,మహబూబాబాద్

శుక్రవారం | 25 ఏప్రిల్ | 2025 | పేజీలు - 4




# తోకబోడు ను నూతన గ్రామపంచాయతీ చేయాలని కలెక్టర్ కు వినతి పత్రం



పర్వతగిరి,ఏప్రిల్24(మనంన్యూస్) :పర్వతగిరి మండల పరిధిలోని ఏనుగల్లు గ్రామం నుండి కొత్త గ్రామపంచాయతీగా 'తోకబోడు' ను ఏర్పాటు చేయాలని జిల్లా కలెక్టర్ ను కలిసిన స్థానికులు. ఏనుగల్లు గ్రామ పరిధిలో గల బొడ్రాయి నుండి బస్టాండ్ వరకు దాదాపు 600 ఓటర్లు ఉన్నారని, ఈ ఏరియాకు తోకబోడు గ్రామపంచాయతీగా ఏర్పాటు చేయాలని జిల్లా కలెక్టర్ను కోరినట్లు తెలిపారు. ఏనుగల్లు గ్రామం విస్తీర్ణంలో చాలా పెద్దగా ఉండడం వలన వీధిలైటు నిర్వహణ, మంచినీటి సౌకర్యము, పారిశుద్ధం, రోడ్ల సౌకర్యాలు సరిగ్గా ఉండడం లేదని, కావున చిన్న గ్రామపంచాయతీ ద్వారా అభివృద్ధి ఎక్కువగా జరుగుతుందనే ఉద్దేశంతో నూతన గ్రామపంచాయతీ ఏర్పాటు చేయాలని జిల్లా కలెక్టర్కు వినతి పత్రం ఇచ్చినట్టు గ్రామస్తులు తెలిపారు. కలెక్టర్ను కలిసిన వారిలో కానిగంటి విజయకుమార్, కర్నే బిక్షపతి, మారబోయిన ఎల్లయ్య, కానిగంటి కర్ణాకర్, పెండ్లి రమేష్, శీలంశెట్టి శ్రీనివాస్, నల్లెల కోటేశ్వర్, గాలి స్వామి, శివరాత్రి సారంగపాణి, గుండా రవి, మంద రాజు తదితరులు ఉన్నారు.

# మామునూరు ఎయిర్‌పోర్ట్‌కు ప్రొఫెసర్ జయశంకర్ పేరు పెట్టాలి

వరంగల్ జిల్లా ప్రతినిధి. ఏప్రిల్ 24(మనం న్యూస్): వరంగల్ జిల్లా మామునూర్ విమానాశ్రయానికి తెలంగాణ సిద్దాంత కర్త ఆచార్య జయశంకర్ పేరు పెట్టాలని తెలంగాణ రాష్ట్ర విశ్వ బ్రాహ్మణ విశ్వకర్మ అధ్యక్షుడు డాక్టర్ వేములవాడ మదన్ మోహన్, గౌరవాధ్యక్షుడు డాక్టర్ లాలుకోట వెంకటాచారి, ప్రధాన కార్యదర్శ చొల్లేటి కృష్ణమాచార్యులు, కోశాధికారి రాగిఫణి రవీంద్రాచారి అన్నారు.ఆచార్య జయశంకర్ సార్ తెలంగాణ మట్టిలో పుట్టి, ఆ మట్టి విముక్తి కోసం, తెలంగాణ ప్రజల మనోభావాలను, ఆకాంక్షలను తమ జీవిత లక్ష్యంగా ఆయన చేసిన త్యాగానికి, విలువలకు, అజరామరమైన కృషికి గుర్తుగా ఆయన స్వస్థలమైన వరంగల్ జిల్లాలో ఉన్న మామునూర్ విమానాశ్రయానికి ఆయన పేరు ఇవ్వడం అనేది సముచితం అన్నారు. ఇది రాజకీయాలకు అతీతంగా తెలంగాణ ప్రజల గౌరవాన్ని జయశంకర్ త్యాగానికి విలువలను నిలబెట్టే ఒక చారిత్రాత్మక అవకాశమన్నారు.



మామునూర్ విమానాశ్రయానికి జయశంకర్ సార్ పేరు పెట్టి, ఆ మహానుభావుడుకి అర్హమైన గౌరవాన్ని అందించాలని కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలను వారు కోరారు

# మాది ఉద్యమ పార్టీ.. తెలంగాణ ప్రజల సేవే మా లక్ష్యం

- కాంగ్రెస్ నాయకుల్లారా ఖబర్దార్ ..
- ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత



ఎల్కతుర్తి (మనం న్యూస్ )ఏప్రిల్ 24 : హనుమకొండ జిల్లా అధ్యక్షులు దాస్యం వినయ్ భాస్కర్ ఎమ్మెల్సీ పోచంపల్లి శ్రీనివాస్ రెడ్డి తక్కలపల్లి రవీందర్రావు హుస్నాబాద్ మాజీ శాసనసభ్యులు వోడితల సతీష్ కుమార్. గురుకులాల సంస్థ మాజీ కార్యదర్శి బిఆర్ఎస్ నాయకులు ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ మాజీ మంత్రులు మాజీ ఎంపీలు మాజీ ఎమ్మెల్యేలు. ఎమ్మెల్సీలు మాజీ కార్పొరేషన్ చైర్మన్లు బిఆర్ఎస్ పార్టీ ఎల్కతుర్తి మండల పార్టీ అధ్యక్షులు పిట్టల మహేందర్. ప్రెస్ మీట్ లో పాల్గొనగా సభ ప్రాంగణాన్ని పర్యవేక్షించిన ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రం కోసం ఏర్పడిన పార్టీ మా బిఆర్ఎస్ పార్టీ 2001లో పుట్టినప్పటినుండి ప్రతి సంవత్సరం పండుగను జరుపుకుంటాం 24 సంవత్సరాలు పూర్తి చేసుకుని 25 వ సంవత్సరంలో అడుగుపెడుతున్న సందర్భంగా ఎల్కతుర్తి మండల కేంద్రంలోని చింతలపల్లి వద్ద రజతోత్సవ సభను జరుపుకోబోతున్నాం 2001 లో కేసీఆర్ పిడికిలి బిగించి పార్టీని స్థాపించారు 14 సంవత్సరాలు ఉద్యమం చేశారు ఎన్నో ఇబ్బందులకు గురి చేసిన కేసీఆర్ తెలంగాణ కోసం ఎన్నోసార్లు రాజీనామా చేశారు ప్రజల సహకారంతో తెలంగాణ కోసం మళ్లీ గెలిచాము ప్రజల మనసు గెలిచాము తెలంగాణ ప్రజల కోరిక దేశవ్యాప్తం చేశారు కాంగ్రెస్ పార్టీ ఆడబిడ్డలకు 2500.లు స్కూటీలు ఇస్తామన్నారు రైతులకు కాళేశ్వరం నీటితో కేసీఆర్ పంటలు పచ్చగా పండేందుకు కృషి చేస్తే కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చాక సరైన ప్రణాళిక లేక పంటలు ఎండబెట్టారు కేసీఆర్ కేసీఆర్ కిట్టు న్యూట్రిషన్ కిట్టు అందించి ఆదుకున్నారు 16 నెలల్లోనే కాంగ్రెస్ పార్టీ చేతగాని పార్టీ అని తేలిపోయిందని అన్నారు ప్రజలు మీకు అధికారం ఇచ్చింది 6 గ్యారంటీలను అమలు చేయని 420 గాళ్లు మీ హామీలను చూసి ప్రజలు అధికారం ఇచ్చినందుకు ప్రజాసేవ చేయండి మీరిచ్చిన హామీలు నెరవేర్చండి కానీ మా రజతోత్సవ పండుగను విమర్శిస్తే చూస్తూ ఊరుకొం ఖబర్దార్ కాంగ్రెస్ నాయకుల్లారా అనీ హెచ్చరించారు టిఆర్ఎస్ పార్టీ బిఆర్ఎస్ పార్టీ గా మారిన తెలంగాణను రెండు పర్యాయాలు మా ప్రభుత్వంతో అభివృద్ధి చేశాం అన్నారు ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ మాట్లాడుతూ తెలంగాణ కోసం కెసిఆర్ ఆమరణ నిరాహార దీక్ష చేపట్టారు ఎందరో అమరులయ్యారు 25 సంవత్సరాల సభ రజతోత్సవ సభను ఈనెల 27న జరుపుకుంటున్నాం కెసిఆర్ రాష్ట్ర రాజకీయాలను కాదు దేశ రాజకీయాలను ప్రభావితం చేసేందుకే టిఆర్ఎస్ తెలంగాణ రాష్ట్ర సమితి బి ఆర్ ఎస్ భారత రాష్ట్ర సమితిగా రూపాంతరం చెందుతుందని అంచలంచలుగా ఎదిగి దేశ రాజకీయాలను శాసిస్తామని అన్నారు సభ కోసం సిపికి బందోబస్తు గురించి వివరించడం జరిగింది పోలీస్ బందోబస్తు తో పాటు బిఆర్ఎస్ వాలంటీర్లు మహిళా వాలంటీర్లు ఏర్పాటు చేయడం జరిగింది అన్ని రకాల సదుపాయాలు పార్కింగ్ సమయం కార్యకర్తల కోసం చేస్తున్నామని తెలిపారు ఈ కార్యక్రమంలో సింగిల్ విండో చైర్మన్ శ్రీపతి రవీందర్ గౌడ్ వైస్ చైర్మన్ మునిగడప శేషగిరి మండల సీనియర్ నాయకులు తంగేడ మహేందర్ యేల్తూరి స్వామి తంగేడ నగేష్ తంగెడ శాలిని శ్రీపతి రమాదేవి మేకల స్వప్న కడారి రాజు గోల్లే మహేందర్ గుండేటి సతీష్ నేత కొమ్మిడి మహిపాల్ రెడ్డి గోడిశాల వినయ్ గౌడ్ జూపాక జడ్సన్ చెవుల తిరుపతి సాతూరి శంకర్ మదార్ గోడిశాల విక్రమ్ గౌడ్ పెండ్యాల సుదర్శన్ దుగ్యాని సమ్మయ్య మదన్ మోహన్ రావు సాతూరి చంద్రమౌళి వేముల సమ్మయ్య చెవుల కొమురయ్య వేముల శ్రీనివాస్ కోరే రాజ్ కుమార్ దేవేందర్ రావు ప్రహల్లాద రావు బాబురావు డుకిరే రాజేశ్వర్ రావు శివాజీ సతీష్ రాజేశ్వరరావు హింగే భాస్కర్ అంబాల రాజ్ కుమార్ శ్రీకాంత్ యాదవ్ చిట్టి గౌడ్ ఉట్కూరి కార్తీక్ పాటి భగవాన్ గౌడ్ నవీన్ రావ్ వంగ సతీష్ కిరణ్ గౌడ్ కొంగ ప్రవీణ్ డెంగు రమేష్ బొంకూరి కార్తీక్ నవీన్ సందెల నరేష్ అనిల్ మురళి మహిళ నాయకులు మునిగడప లావణ్య బొంకూరి రజిత తంగెడ అనిత మేరీ కృష్ణవేణి భాగ్య రమ తదితరులు పాల్గొన్నారు

# పుట్టినరోజు సందర్భంగా మాజీ ఎంపీపీ ని ఆశీర్వదించిన ఏం.ఎల్.ఏ పల్లా



నర్మెట ఏప్రిల్ 24 మనం న్యూస్: నర్మెట్ట మండల తాజా మాజీ ఎంపీపీ తేజావత్ గోవర్ధన్ నాయక్ పుట్టినరోజు సందర్భంగా గురువారం జనగామ నియోజకవర్గ శాసనసభ్యులు డా. పల్లా రాజేశ్వర్ రెడ్డి తన జనగామ క్యాంపు కార్యాలయంలో గోవర్ధన్ నాయక్ కు శాలువా కప్పి, కేక్ కట్ చేపించి శుభాకాంక్షలు తెలిపి ఆశీర్వదించారు. ఈ కార్యక్రమం లో బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు గద్దల నర్సింగా రావు, మండల అధ్యక్షులు చింతకింది సురేష్, తాజా మాజీ జెడ్పి కోఆప్షన్ సభ్యులు ఎండి గౌస్, తాజా మాజీ సర్పంచ్ ఆమెడపు కమలాకర్ రెడ్డి, రామిని శివరాజు, కంతి రాజలింగం, నక్కల రవి,గడపురం శశిధర్, హేండిగ హరికృష్ణ, బెదదం సుధాకర్, రాజేష్ తదితరులు పాల్గొన్నారు.

# మహిళా భాగస్వామ్యంతోనే గ్రామాల అభివృద్ధి సాధ్యం

- ప్రతి ఒక్కరూ పరిశుభ్రత పై ప్రత్యేక శ్రద్ధ చూపాలి
- వృధా నీటిని ఇంకుడు గుంతలకి మళ్ళించాలి
- డిఆర్డిఏ-సెర్ప్ ఇల్లంద కమ్యూనిటీ కోఆర్డినేటర్ గోలి కొమురయ్య



వర్ధన్నపేట,ఏప్రిల్ 24,(మనం ప్రతినిధి): ప్రతి ఒక్కరూ వ్యక్తిగత పరిశుభ్రతను పాటించి, చెత్తావెదారమును క్రమ పద్దతిలో పాటించేలా ప్రజల ప్రవర్తనలో మార్పు తీసుకురావడానికి మహిళా స్వయం సహాయక బృందాల సభ్యులు ప్రత్యేక శ్రద్ధ చూపాలని సెర్ప్-డిఆర్డిఏ ఇల్లంద కమ్యూనిటీ కోఆర్డినేటర్ గోలి కొమురయ్య అన్నారు గురువారం వర్ధన్నపేట మండలం ఉప్పరపల్లి గ్రామంలో డిఆర్డిఏ గ్రామీణ అభివృద్ధి శాఖ జిల్లా అధికారి కౌసల్య దేవి ఆదేశానుసారం శ్రీ మణికంఠ కాకతీయ గ్రామైక్య సంఘాల ఆధ్వర్యంలో పంచాయతీ దివాస్ (పంచాయతీరాజ్ దినోత్సవ) కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగింది.ఈ కార్యక్రమంలో ఆయన పాల్గొని మాట్లాడారు. ముందుగా మహిళలు అందరితో కలిసి ఆయన స్వచ్ఛగా శపథం ప్రతిజ్ఞను చేశారు. అనంతరం మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ మరుగుదొడ్డి నిర్మించుకొని బహిరంగ మల మూత్ర విసర్జన చేయకుండా అవగాహన కల్పించాలని సూచించారు.వృధా నీటిని ఇంకుడు గుంతలకు మళ్లించి భూగర్భ జల నిధిని పెంచేలా ప్రతి ఒక్కరు కృషి చేయాలని కోరారు. ప్రతి ఒక్కరూ సంపూర్ణ పారిశుద్ధ్యాన్ని పాటించి ఆరోగ్యవంతమైన సమాజాన్ని నిర్మించుటకు కృషి చేయాలన్నారు. మహిళా భాగస్వామ్యంతోనే గ్రామాల అభివృద్ధి చెంది భారతదేశ సుభిక్షంగా వర్ధిల్లుతుందని తెలిపారు. ఈ సమావేశంలో పంచాయతీ కార్యదర్శి సహజ ఆశ వర్కర్లు వివో అధ్యక్ష కార్యదర్శులు కట్ట రజిత భవాని అనిత నాగలక్ష్మి వివో ఏలు రోజా మమత 30 స్వయం సహాయక బృందాల మహిళలు గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

# 28 న భూ భారతిపై అవగాహన సదస్సు



మనం న్యూస్ ఏప్రిల్ 24 భీమదేవరపల్లి: ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న భూ భారతి చట్టంపై రైతులకు మండలంలోని ముల్కనూర్ శ్రీ గార్డెన్స్ లో సోమవారం అవగాహన కల్పించనున్నట్లు తహసీల్దార్ ప్రవీణ్ తెలిపారు. తహసీల్దార్ మాట్లాడుతూ.ముఖ్య అతిథిగా మంత్రి పొన్నం ప్రభాకర్, జిల్లా కలెక్టర్ ప్రావిణ్య, అదనపు కలెక్టర్ వెంకట్ రెడ్డి, ఆర్డిఓ రాథోడ్ రమేష్ లు హాజరవుతున్నట్లు తెలిపారు.భూ భారతి చట్టం-2025లోని అంశాలపై రైతులకు అవగాహన కల్పిస్తారని, రైతులందరూ ఈ అవ కాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు.

# ఈ నెల 27న మెగా జాబ్ మేళా పుష్ప గ్రాండ్‌లో

## – ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు



మనం న్యూస్ భూపాలపల్లి ప్రతినిధి : ఈ నెల 27వ తేదీన జిల్లా కేంద్రంలోని పుష్ప గ్రాండ్ కన్వెన్షన్ హాల్లో జరిగే మెగా జాబ్ మేళా కార్యక్రమానికి వచ్చే యువతకు ఎలాంటి ఇబ్బందులు రాకుండా అన్ని ఏర్పాట్లు చేయాలని ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు తెలిపారు. గురువారం ఏర్పాట్లపై రెవెన్యూ, పోలీస్, పంచాయతి రాజ్, పరిశ్రమ లు, వైద్య, విద్య, ఆర్టిఓ, సింగరేణి, జెన్కో అధికారులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నియోజకవర్గంలోని అన్ని గ్రామాల నుండి సుమారు పదిహేను వేల మంది నిరుద్యోగ యువత జాబ్ మేళాకు హాజరయ్యే అవకాశాలు ఉన్నాయని, వారికి ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా అన్ని శాఖల అధికారులు సమన్వయంతో తగు ఏర్పాట్లు చేయాలని ఎమ్మెల్యే సూచించారు. సత్యనారాయణ రావు వివిధ శాఖల జిల్లా అధికారులకు కీలక సూచనలు చేశారు. ఏర్పాట్లపై అధికారులకు పలు కీలక సూచనలు చేశారు. ఇప్పటి వరకు ఆన్లైన్ ద్వారా 7,624 మంది నిరుద్యోగులు పేర్లు నమోదు చేసుకున్నట్లు తెలిపారు. గ్రామాల నుండి జిల్లా కేంద్రానికి చేరుకోవడానికి రవాణా సౌకర్యం ఏర్పాటు తో పాటు మంచి నీరు, మజ్జిగ, అల్పాహారం తదితర ఏర్పాట్లను చేయాలని అధికారులను ఆదేశించారు. పుష్ప గ్రాండ్ లో మంచినీరు, స్టాల్స్ ఏర్పాటు చేయాలని సింగరేణి జీఎంకు సూచించారు. ఎందరో నిరుద్యోగులకు ఉపాధి అవకాశాలు కల్పించే ఈ మహోన్నత కార్యక్రమాన్ని ప్రతి ఒక్కరూ తమ సొంత కార్యక్రమంగా భావించి అన్ని ఏర్పాట్లు చేయాలని తెలిపారు. ఉపాధి లభించక చదువుకున్న యువత చెడు వ్యసనాలకు బానిసలుగా మా-రుతున్నారని వారిని సన్మార్గంలో నడిపించాల్సిన భాధ్యత మనందరిపై ఉందని, యువత ఉపాధి అవకాశాలు సద్వినియోగం చేసుకుని ఆర్థికంగా బలోపేతం అవుతారని సూచించారు. వేసవి దృష్ట్యా అత్యవసర మందులు, ఓ ఆర్ ఎస్ ప్యాకెట్లు, అంబులెన్స్ ఏర్పాటుతో పాటు ప్రధాన ఆసుపత్రిలో అత్యవసర బెడ్లు అందుబాటులో ఉంచాలని వైద్యాధికారులకి సూచించారు. కొంతమంది ఆన్ లైన్ లో రిజిస్ట్రేషన్ చేసుకోలేని వారి కోసం అదే రోజు నమోదు చేసుకోవడానికి అవకాశం కల్పించినట్లు తెలిపారు. అందుకు కంపెనీల వారీగా ఖాళీలను తెలిపే విధంగా పెద్ద ఫ్లెక్సీలు ఏర్పాటు చేయాలని సూచించారు. టాస్క్ కంపెనీ ప్రతినిధులు ఒకరోజు ముందుగానే హైదరాబాద్ నుండి భూపాలపల్లికి వచ్చే అవకాశం ఉన్నందున సింగరేణి, జెన్కో అధికారులు వారికి వసతితో పాటు భోజన సౌకర్యం ఏర్పాటు చేయాలని సూచించారు. 87 కంపెనీలు వస్తున్నట్లు సమాచారం ఇచ్చారని, పెరిగే అవకాశముందని తగినట్లు ఏర్పాట్లు, స్టాల్స్ ఏర్పాటు చేయాలని సూచించారు. జాబ్ మేళా విజయవంతానికి గ్రామస్థాయిలో పంచాయతీ కార్యదర్శి, మండల స్థాయిలో ఎంపీడీవో, ఎమ్మార్వో, జిల్లా స్థాయిలో స్థానిక సంస్థలు అదనపు కలెక్టర్ కన్వీనర్ గా ఉంటారన్నారు. మనందరం సమష్టి బాధ్యతగా సమన్వయం చేసుకుంటూ ఇట్టి జాబ్ మేళాను విజయవంతం చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ విజయలక్ష్మి, సింగరేణి జిఎం రాజేశ్వర రెడ్డి, జెన్కో సీఈ శ్రీ ప్రకాశ్, డిపిఓ నారాయణరావు, డిఆర్డీఓ నరేష్, జిల్లా వైద్యాధికారి డా మధుసూదన్, పరిశ్రమల జిఎం సిద్దార్థ, క్రీడల అధికారి రఘు,ఆర్డిఓ సంధాని, డీఈవో రాజేందర్ తదితరులు పాల్గొన్నారు.

# యువత మత్తుకు బానిస కావొద్దు



మనం న్యూస్ ఏప్రిల్ 24 భీమదేవరపల్లి: యువత, విద్యార్థులు మత్తు పదార్థాలకు బానిస కావద్దని మండలంలోని కొప్పూర్ విశ్వనాథ కాలనీ భీమదేవరపల్లి ముత్తారం కొత్తపల్లి గ్రామాల్లో డ్రగ్స్ పోరు యాత్ర నిర్వహించారు. ఈ సందర్భంగా హుస్నాబాద్ నియోజకవర్గ జేపీసీ చైర్మన్ కవ్వ లక్ష్మారెడ్డి మాట్లాడారు. మత్తు పదార్థాలకు అలవాటుపడి విలువైన జీవితాలను నాశనం చేసుకోవద్దని సూచించారు.ఇంటి మనుగడకు కు మహిళల పాత్ర ఎంత ముఖ్యమో గ్రామాల సమగ్ర అభివృద్ధికి మహిళా సంఘాలు కృషి చేయాల్సిందిగా పిలుపునిచ్చారు. కార్యక్రమంలో ఏపిఎం దేవానంద్, ద్యాగల సారయ్య, జేపీసీ కోఆర్డినేటర్ మేకల వీరన్న, అంబేద్కర్ సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చెప్యాల ప్రకాష్, లక్ష్మణ్, బిక్షపతి, ఎదుల పురం తిరుపతి, మొగిలి, గద్ద రాజామాణి కుమారస్వామి, పద్మ ఆశీర్వాదం జగదీష్ కొమ్ముల స్వరూప సిసి బాలచందర్ సరళ, శ్రీలత, అరుణ,స్వరూప రాణి కవిత ,సోని ,సప్న తదితరులు పాల్గొన్నారు.

# వేసవి సెలవుల దృష్ట్యా పిల్లల పట్ల తల్లి తండ్రులు అప్రమత్తంగా ఉండాలి..!

**- రేగొండ, ఎస్సై ఎన్.ఎస్ఐ సందీప్ కుమార్..**



రేగొండ ఏప్రిల్ 24 (మనం న్యూస్) : వేసవి సెలవుల దృష్ట్యా పిల్లలపై తల్లింద్రులు నిత్యం అప్రమత్తంగా ఉండాలని రేగొండ ఎస్ఐ సందీప్ కుమార్ తల్లిదండ్రులకు సూచించారు. గురువారం ఆయన విలేకరుల సమావేశంలో మాట్లాడారు. ఉష్ణోగ్రతలు భారీగా పెరగడంతో విపరీతంగా వడగాలులు వీస్తూ..ఎండలు కొడుతున్నందున పిల్లలను ఎండలో తిరగనివ్వకుండా చూడాలన్నారు. లేకుంటే వడదెబ్బ తగిలే ప్రమాదం ఉందన్నారు. అలాగే పిల్లలు స్నేహితులతో కాకుండా తల్లిదండ్రుల సమక్షంలోనే ఈత నేర్చుకునేలా జాగ్రత్తలు తీసుకోవాలని తల్లిదండ్రులను కోరారు. స్నేహితులతో మాత్రం ఈతకు పంపిస్తే ప్రమాదాలు జరిగే అవకాశం ఉంటుందన్నారు. ద్విచక్ర వాహనాలను మాత్రం పిల్లలకు ఇవ్వద్దని, రోడ్డు ప్రమాదాలు జరిగే అవకాశం ఉంటుందన్నారు. వేసవి సెలవులు ఆనందంగా గడపాలంటే పిల్లలను తల్లిదండ్రులు నిరంతరం పర్యవేక్షించాలన్నారు.

# డైరీ ఆవిష్కరణ



మనం న్యూస్ ఏప్రిల్ 24 భీమదేవరపల్లి: మండలంలోని కొత్త కొండ వీరభద్ర స్వామి ఆలయంలో తెలంగాణ రాష్ట్ర అర్చక ఉద్యోగ జేఏసీ నూతన డైరీ గురువారం చైర్మన్ గంగు ఉపేందర్ శర్మ ఆధ్వర్యంలో ఆవిష్కరించారు. అర్చక ఉద్యోగుల సమస్యలపై త్వరలో జరగబోయే మీటింగ్లో చర్చిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో దేవాలయ ఉప ప్రధాన అర్చకులు రాజయ్య ముఖ్య అర్చకులు రాంబాబు శ్రీకాంత్ శర్మ అర్చకులు వినయ్ శర్మ శివకుమార్ శరత్చంద్ర సందీప్ శ్రవణ్ రవి శర్మ పాల్గొన్నారు.

# సన్న బియ్యం పంపిణీ పథకం విప్లవాత్మకం..

**-మొగుళ్ళపల్లి మాజీ సర్పంచ్ మోటే ధర్మన్న..**



రేగొండ, (మొగుళ్లపల్లి ) ఏప్రిల్ 24, (మనం న్యూస్): దేశంలో ఎక్కడా లేని విధంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సన్న బియ్యం పంపిణీ పథకం తెలంగాణ రాష్ట్రంలో అమలు చేయడం విప్లవాత్మకమని మొగుళ్లపల్లి మాజీ సర్పంచ్ మోటే ధర్మన్న అన్నారు. గురువారం ఆయన మొగుళ్లపల్లి మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడారు. శ్రీమంతులు తినే సన్న బియ్యాన్ని పేదలకు అందిస్తున్న ఘనత ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికే దక్కుతుందన్నారు. సన్న బియ్యం పంపిణీతో 80 శాతానికి పైగా బడుగు, బలహీన వర్గాల ప్రజలు ప్రయోజనం పొందుతున్నారని తెలిపారు. ఏ రాష్ట్రంలోనూ సన్న బియ్యం పంపిణీ చేయడం లేదని, ఒక్క తెలంగాణ రాష్ట్రంలోనే ప్రభుత్వం సన్నబియ్యాన్ని ఉచితంగా పంపిణీ చేస్తున్నదని ప్రజలంతా ఈ సన్నబియాన్ని వినియోగించుకోవాలని సూచించారు. ఒక పక్క రాష్ట్రంలో ఆర్థిక ఇబ్బందులుఎదుర్కొంటూ కూడా పేద ప్రజల అభ్యున్నతికి కృషి చేస్తూ ప్రజా సంక్షేమ పథకాలు అమలు చేస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వంపై మీ అందరి ఆశీస్సులు, దీవెనలు ఉండాలని కోరారు.

# ఎండ తీవ్రత వడదెబ్బపై ప్రజలకు ఆరోగ్య సూచనలు



ఎల్కతుర్తి (మనం న్యూస్) ఏప్రిల్ 24 : హనుమకొండ జిల్లా ఎల్కతుర్తి మండల కేంద్రంలోని నూతన గ్రామపంచాయతీలో గ్రామ కార్యదర్శి శ్రీనివాస్ ఆధ్వర్యంలో ఎండ తీవ్రత వడ దెబ్బ పై మండల ప్రజలకు ఆరోగ్య సూచనలు కోసం నిర్వహించిన కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ ప్రయాణం చేసేటప్పుడు తాగునీరు ఓఆర్ఎస్ తో పాటు నిమ్మరసం మజ్జిగ పండ్ల రసాలు ఇంట్లో తయారు చేసుకొని చిటికెడు ఉప్పు కలిపి త్రాగాలని కర్బూజా ఆరెంజ్ పుచ్చకాయ పైనాపిల్ ద్రాక్ష దోసకాయ పాలకూర స్థానికంగా లభించే పండ్లు కూరగాయలు లో అధిక నీటి పరిణామం కలిగి ఉన్న సీజనల్ పండ్లు కూరగాయలు తినాలని వేసవికాలంలో సన్నని వదులుగా ఉండే కాటన్ దుస్తులను ధరించడం మంచిదని సూర్య రష్మీ బారిన పడకుండా తలకు తలపాక గొడుగు టోపీ రుమాల్ సున్ని లాంటివి ఉపయోగించాలని తీవ్రమైన ఎండ వడగాలులో వాతావరణం వేడిగా ఉన్నందున ప్రజలు ఇళ్లలోనే జాగ్రత్తగా ఉండాలని కోరారు తప్పనిసరి పరిస్థితుల కారణంగా ప్రయాణం చేసే వ్యవసాయ కూలీలు కార్మికులు ప్రయాణికులు వాహనదారులు తగిన జాగ్రత్తలు తీసుకోవాలని తెలిపారు ఈ కార్యక్రమంలో గ్రామ కార్యదర్శి శ్రీనివాస్ ఏఎన్ఎం స్వరూప రాణి అంగన్వాడీ టీచర్స్ అంబాల విజయ గొడిశాల శోభ రాణి ఐకెపి సీఏ కోరే కల్పన ఆశా వర్కర్స్ ఇసం పెల్లి రజిత జంపాల రాధిక రమ

# వేసవి సెలవుల దృష్ట్యా పిల్లల పట్ల తల్లి తండ్రులు అప్రమత్తంగా ఉండాలి..

**- మొగుళ్ళపల్లి ఎస్ఐ బి అశోక్**



రేగొండ,( మొగుళ్ళపల్లి ఏప్రిల్ 24, (మనం న్యూస్ ): వేసవి సెలవుల దృష్ట్యా పిల్లలపై తల్లింద్రులు నిత్యం అప్రమత్తంగా ఉండాలని మొగుళ్ళపల్లి ఎస్ఐ బి అశోక్ తల్లిదండ్రులకు సూచించారు. గురువారం ఆయన విలేకరుల సమావేశంలో మాట్లాడారు. ఉష్ణోగ్రతలు భారీగా పెరగడంతో విపరీతంగా వడగాలులు వీస్తూ..ఎండలు కొడుతున్నందున పిల్లలను ఎండలో తిరగనివ్వకుండా చూడాలన్నారు. లేకుంటే వడదెబ్బ తగిలే ప్రమాదం ఉందన్నారు. అలాగే పిల్లలు స్నేహితులతో కాకుండా తల్లిదండ్రుల సమక్షంలోనే ఈత నేర్చుకునేలా జాగ్రత్తలు తీసుకోవాలని తల్లిదండ్రులను కోరారు. స్నేహితులతో మాత్రం ఈతకు పంపిస్తే ప్రమాదాలు జరిగే అవకాశం ఉంటుందన్నారు. ద్విచక్ర వాహనాలను మాత్రం పిల్లలకు ఇవ్వద్దని, రోడ్డు ప్రమాదాలు జరిగే అవకాశం ఉంటుందన్నారు. వేసవి సెలవులు ఆనందంగా గడపాలంటే పిల్లలను తల్లిదండ్రులు నిరంతరం పర్యవేక్షించాలన్నారు.

# అంగన్వాడీలకు మే నెల సెలవులు ఇవ్వాలని కలెక్టరేట్ ఎదుట ధర్నా



హనుమకొండ, ఏప్రిల్ 24 (మనం న్యూస్) : వేసవి తీవ్రత, వడగాలలును దృష్టిలో పెట్టుకొని అంగన్వాడీ టీచర్లు, ఆయాలకు సెలువు ఇవ్వాలని అంగన్వాడీ యూనియన్ అధ్యక్షుడు, సిఐటియు జిల్లా కార్యదర్శి రాగుల రమేష్ డిమాండ్ చేసారు. ఈ మేరకు గురువారం హనుమకొండ కలెక్టరేట్ ఎదుట తెలంగాణ అంగన్వాడీ టీచర్స్అండ్ హెల్పర్స్యూనియన్ (సిఐటియు) ఆధ్వర్యంలో ధర్నా చేసారు. ఈ సందర్భంగా అంగన్వాడీ ఐక్యత వర్ధిల్లాలి, మే నెల సెలవులు ఇవ్వాలి, సిఐటియు జిందాబాద్, లేబర్ కోడ్లను రద్దు చేయాలి అంటూ పెద్ద ఎత్తున నినాదాలు చేశారు. అనంతరం రమేష్ మాట్లాడుతూ రోజు రోజుకు ఉష్ణోగ్రతలు పెరుగుతుండటంతో ప్రభుత్వ పాఠశాలలకు ఇస్తున్నట్లుగా మే మాసం సెలువులు ఇవ్వాలన్నారు. అంగన్వాడీ కేంద్రాలలో మంచినీరు, మరుగుదొడ్లు, కరెంటు లాంటి సౌకర్యం కల్పించాలని డిమాండ్ చేసారు. అంగన్వాడీ ఉద్యోగులను కేంద్ర ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించాలనీ, అంగన్వాడీ ఉద్యోగులకు ఈఎస్ఐ, పీఎఫ్ సౌకర్యం కల్పించాలన్నారు. కేంద్ర బడ్జెట్లో ఐసిడిఎస్కు నిధులను పెంచాలని, అంగన్వాడీలకు నష్టం చేకూర్చే నాలుగు లేబర్ కోడ్స్ను రద్దు చేయాలని, టీచర్స్కు రూ.32 వేలు, ఆయాలకు రూ.26 వేల కనీస వేతనం చెల్లించాలని డిమాండ్ చేశారు. అనంతరం కలెక్టర్ పి. ప్రావీణ్యకు వినతి పత్రం అందజేసారు. ఈ కార్యక్రమంలో నాంపల్లి శోభారాణి, జమున, యం.అరుణ, ఆర్ సత్తెమ్మ, బానోతు తిరుమల, మమత, ప్రమీల, లక్ష్మి, ఆర్ సునీత, బి స్వరూప తదితరులు పాల్గొన్నారు

# పంచాయతీ కార్యదర్శిని వేధింపులకు గురి చేసిన వారిపై చర్యలు తీసుకోవాలి

## - ఎన్ హెచ్ ఆర్ సి ఇంచార్జి జయరాజ్ డిమాండ్

పర్వతగిరి,ఏప్రిల్ 24,(మనం న్యూస్): పర్వతగిరి మండల కేంద్రంలో ఎన్ హెచ్ ఆర్ సి ఇంచార్జి గారే జయరాజ్ ఆధ్వర్యంలో విలేకరుల సమావేశాన్ని నిర్వహించారు అనంతరం జయరాజ్ మాట్లాడుతూ రాజన్న సిరిసిల్ల జిల్లా తంగళ్ళపల్లి మండలం బద్దెనపల్లి పంచాయతీ కార్యదర్శి ప్రియాంక ఓ రాజకీయ పార్టీ నాయకులు వేధిస్తున్నారని వారి పేర్లతో లేఖ రాసి తీవ్ర మనస్తాపానికి గురై ఇంటి నుండి వెళ్లిన ఘటనపై విచారణ జరిపించి బాధ్యులైన వారిపైన కఠిన చర్యలు తీసుకోవాలని నేషనల్ హ్యూమన్ రైట్స్ వరంగల్ గ్రేటర్ కమిటీ మరియు పర్వతగిరి మండల ఇన్చార్జి అయిన గారె జయరాజ్ ఒక ప్రకటనలో డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇప్పటికే పంచాయతీ కార్యదర్శులు తీవ్రమైన పని ఒత్తిడికి గురవుతున్నారని వారిని వ్యక్తిగతంగా వేధించడం మూర□పు చర్య అని అన్నారు. అలాంటి వారిపట్ల కఠినమైన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. అనేక ఒత్తిడిల మధ్య ప్రభుత్వ సంక్షేమ పథకాలను విజయవంతంగా ప్రజలకు చేరవేస్తున్న పంచాయతీ కార్యదర్శులను రాజకీయ నాయకులు వేధించడం సరికాదని అన్నారు. ఇటువంటి ఘటనల పట్ల ప్రభుత్వం మరియు ఉన్నతాధికారులు కఠినంగా వ్యవహరించాలని కోరారు. పంచాయతీ కార్యదర్శి ప్రియాంక తన లేఖలో రాసిన పేర్లు గల వ్యక్తులను విచారించి తప్పు నిరూపణ



అయితే వారి పైన చట్టపరమైన చర్యలు తీసుకోవడంతో పాటు పార్టీపరమైన క్రమశిక్షణ చర్యలు తీసుకొని వారిని పార్టీ నుండి సస్పెండ్ చేయాలని డిమాండ్ చేశారు.

# బర్రెను ఢీకొట్టిన మట్టి టిప్పర్

మనం న్యూస్ ఏప్రిల్ 24 భీమదేవరపల్లి: హనుమకొండ జిల్లా భీమదేవరపల్లి మండలం కొత్తపల్లి చెరువు కట్ట సమీపంలో ముల్కనూర్ నుండి ఎల్కతుర్తి వైపు వెళ్తున్న ఓ సంస్థ మట్టి టిప్పర్ అతివేగంతో వచ్చి పాడి గేదెను ఢీ కొట్టడంతో అక్కడికక్కడే మృతి చెందింది. టిప్పర్ డ్రైవర్ పరార్ అవుతుంటే బర్రె యజమాని పట్టుకొనగా రాజేందర్ తన కొడుకు సన్నీ పై డ్రైవర్ దాడి కి పాల్పడ్డాడని పేర్కొన్నారు. స్థానికులు పోలీసులకు సమాచారం అందించగా టిప్పర్ ని పోలీస్ స్టేషన్ కు తరలించారు. బర్రె విలువ 60,000 ఉంటుందని



బాధితుడు బొల్లి రాజేందర్ తెలిపారు.

# ప్రొఫెసర్ జయశంకర్ ప్రస్తావన లేకుండా తెలంగాణ లేదు

## - ఎమ్మెల్సీ కవిత

హనుమకొండ, ఏప్రిల్ 24(మనం న్యూస్): ఈ నెల 27వ తేదీన ఎల్కతుర్తిలో నిర్వహించనున్న బీఆర్ఎస్ పార్టీ రజతోత్సవ మహాసభ చరిత్రలో నిలుస్తుంది. తెలంగాణ ప్రస్తావన వచ్చినప్పుడు ప్రొఫెసర్ జయశంకర్ ప్రస్తావన లేకుండా తెలంగాణ ఉండదు అని ఎమ్మెల్సీ కవిత అన్నారు. ఓరుగల్లు గడ్డ మీద నుండి ఆ మహనీయుడిని తలుచుకోవడం మన అందరి బాధ్యత అన్నారు. వారు తెలంగాణ భావజాలాన్ని బతికించి అందిస్తే ఆయన ఉద్యమ స్ఫూర్తిని కేసీఆర్ కొనసాగించి రాష్ట్రాన్ని సాధించి తన దక్షతను చాటుకున్నారని తెలిపారు. బీఆర్ఎస్ రజతోత్సవ సభ సందర్భంగా ఏనుగుల రాకేష్‌రెడ్డి రూపిందించిన 'ఎగిసెర బలే ఎగిసెర సారే రావాలంటూ ఓరుగల్లు పిలిచెర' అనే పాట సడీ ఆవిష్కరణ కార్యక్రమం హనుమకొండ సుబేదారిలోని ఎస్ఆర్ కన్వెన్షన్లో జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన ఎమ్మెల్సీ పాట సీడీని ఆవిష్కరించారు. అలాగే రిటైర్డ్□ తహసిల్దార్ మమహద్ సిరాజుద్దీన్ రచించిన పాటను సైతం ఆవిష్కరించి రాకేష్‌రెడ్డిని, సిరాజోద్దిన్‌లను అభినందించారు. ఈ సంరర్భంగా కవిత మాట్లాడుతూ బీఆర్ఎస్ 14ఏళ్ల



పోరాటం, 10 ఏళ్ల పాలనలో తెలంగాణ ఆత్మగౌరవాన్ని విలసిల్లచేసి, దేశంలో నెంబర్‌వన్ రాష్ట్రంగా తెలంగాణను నిలబెట్టిందన్నారు. 2001లో కేసీఆర్ ఉద్యమం మొదలు పెట్టిన తర్వాత మన యాసను సగర్వంగా మైకుల ముందు మాట్లాడే పరిస్థితి వచ్చిందని తెలిపారు. సభను విజయవంతం చేయడంకోసం సోదరుడు రాకేష్ రెడ్డి ముందుపడి ఇంతటి మంచి పాటను గొప్పగా పాటను రూపొందించడం చాలా సంతోషం అన్నారు. ఈ కార్యక్రమంలో భారత జాగృతి రాష్ట్ర ఉపాధ్యక్షుడు దాస్యం విజయ్ భాస్కర్, రజనీ సాయిచంద్, గాయకుడు మానుకోట ప్రసాద్, పద్మశ్రీ అవార్డు గ్రహిత గడ్డం సమ్మయ్య, సిరికొండ ప్రశాంత్, కవి ఎంబా సిరాజొద్దిన్ పాల్గొన్నారు.

# ఘనంగా జరుపుకొన్న పంచాయతీ రాజ్ దినోత్సవం

ధర్మసాగర్ ఏప్రిల్ 24 (మనం న్యూస్) : మండల గ్రామ పంచాయతీ రాజ్ దినోత్సవం ను పురస్కరించుకొని మండల కేంద్రంలో ఘనంగా నిర్వహించడం జరిగినది . ఈ కార్య క్రమం ఎంపీడీవో కే అనిల్ కుమార్ ఆధ్వర్యంలో జరిగింది. ఈ కార్యక్రమానికి అడిషనల్ డి ఆర్ డి ఓ శ్రీనివాస రావు ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడుతూ ,పంచాయతీ రాజ్ వ్యవస్థ ఏర్పాటు అయిన నాటి నుండి ప్రతి పల్లె, గ్రామాలలో మంచి నీటి సరఫరా,పారిశుద్ధ్యము పచ్చదనం అభివృద్ధి చెంది నవి గ్రామాలు అభివృద్ధి పథంలో ముందుకు వెళుతున్నాయని తెలిపారు .అదేవిధంగా మండల పరిషత్ అభివృద్ధి అధికారి కె అనిల్ కుమార్ మాట్లాడుతూ 75 సంవత్సరాల స్వతంత్ర భారత దేశంలో గాంధీజీ కలలు కన్న గ్రామ స్వరాజ్యం పంచాయతీ రాజ్ వ్యవస్థ ఏర్పాటు అయిన నాటి నుండి అభివృధి చెందుతున్నాయి , గ్రామంలో పచ్చదనం పరిశుభ్రత ప్రాధాన్యత పెరిగిందని తెలిపారు. ధర్మసాగర్ గ్రామంలో పరిశుభ్రత గురించి చేతులు ఏవిధంగా శుభ్రం చేసుకోవాలి అనే విషయాన్ని ప్రాక్టికల్ గా ప్రజలకు సంబంధిత ఏఎన్ఎం ల ద్వారా తెలిజేయడం జరిగినది. ఈ కార్యక్రమంలో ఏపీ ఎం అనిత , పంచాయతీ కార్యదర్శులు , మహిళలు, గ్రామ ప్రజలు పాల్గొన్నారు. ఇట్టి కార్యక్రమమునకు ముందు జమ్మూ కాశ్మీర్ లోని పహల్గంలో ఉగ్రదాడిలో చనిపోయిన వారికి 2 నిమిషాలు మౌనం పాటించడం జరిగినది.

# ఆర్ట్స్ కళాశాలను సందర్శించిన పాలమూరు సాహితీ వేత్తలు

హనుమకొండ.ఏప్రిల్24(మేజర్ న్యూస్ సూర్య): మహబూబ్‌నగర్ జిల్లాకు చెందిన 22 మంది తెలుగు సాహితీ వేత్తలు గురువారం హనుమకొండలోని ఆర్ట్స్ అండ్ సైన్స్ కళాశాలను సందర్శించారు. వరంగల్‌లోని




సాహిత్య కారుల జన్మ స్థలాలను, నివాస స్థలాలను సందర్శనలో భాగంగా ఆర్ట్స్ కళాశాల మొదటి ప్రిన్సిపాల్ ప్రముఖ సాహిత్యవేత ఆచార్య రాయపోలు సుబ్బారావు పనిచేసిన చోటును సందర్శించడం సంతోషంగా ఉందన్నారు. పాలమూరు జిల్లా నుంచి బస్సు యాత్ర నిర్వహిస్తున్నట్లు వారు పేర్కొన్నారు. సాహిత్యకారుల వెంట ఆర్ట్స్ కళాశాల మాజీ ప్రిన్సిపాల్ ఆచార్య బన్న ఐలయ్య, సాహితీ వేతలు రామశాస్త్రి, వీఆర్ విద్యార్థి ఉన్నారు. సాహితీ వేత్తలకు కళాశాల గొప్పతనాన్ని ఆచార్య బన్న ఐలయ్య తెలియజేశారు ముఖ్యంగా ఉత్తర తెలంగాణలో మొట్టమొదటి విద్యా కేంద్రమైన ఆర్ట్స్ కళాశాల 100 సంవత్సరాల చరిత్ర కలిగిన చారిత్రాత్మకమైన విద్యాసంస్థ అని తెలియజేశారు. పాలమూరు సాహిత్యవేతలకు ఆర్ట్స్ కళాశాల వైస్ ప్రిన్సిపల్ రెహమాన్ స్వాగతం పలికారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ గిరి ప్రసాద్, డాక్టర్ ఆదిరెడ్డి, హరికుమార్ బోధ నేతర సిబ్బంది ఉన్నారు.

# ఉగ్రదాడికి నిరసనగా కొవ్వొత్తుల ర్యాలీ

మనం న్యూస్ ఏప్రిల్ 24 భీమదేవరపల్లి: జమ్మూ కశ్మీర్ లో పర్యాటకులపై ఉగ్రవాదులు కాల్పులు జరిపి హత్య చేయాడానికి నిరసనగా గురువారం మండలంలోని కొత్తపల్లి గ్రామంలో కాంగ్రెస్



ఆధ్వర్యంలో కొవ్వొత్తుల ర్యాలీ నిర్వహించారు. నల్ల బ్యాడ్జి లతో నిరసన వ్యక్తం చేశారు. ర్యాలీలో గ్రామ శాఖ అధ్యక్షుడు శిఖ బాబు, యూత్ అధ్యక్షుడు క్రాంతి, మహిళ అధ్యక్షురాలు స్వప్న, అంబేద్కర్ సంఘం అధ్యక్షుడు సురేష్, నరేష్, పాపమా, శ్రీలత, రాద, తిరుపతి, సన్నీ, గ్రామస్థులు పాల్గొన్నారు.